# మనుషులంతా ఒక్కటే! — వసుంధర



మంగమ్మను పనిలో పెట్టుకునే యించింది రాజేశ్వరి. దాని వయసు
ముందు కాస్త తటపటా పాతికేళ్ళ లోపే. సన్నగా నాజూగ్గా

ఉన్న మూలాన మరికాస్త చిన్న పిల్ల లాగుంటుంది. చక్రాల్లాంటి కళ్ళు. పిటపిటలాడే ఒళ్ళు. చామన ఛాయ రంగు. తొలి చూపులోనే ప్రేమించేటంతటి అందం కాక పోయినా, అభ్యంతర పెట్టకపోతే మీద చెయ్యి వెయ్యాలనిపించే రూపం మంగమ్మది.

మంగమ్మ గొడవ పెట్టకుండా పని చేస్తుందనీ, పరిశుభ్రంగా వుంటుందనీ, దొంగ బుద్ధులు లేవనీ చాలామంది రాజేశ్వరికి చెప్పారు. అదీకాక మంగమ్మ కిప్పుడు డబ్బు అవసరం. దాని మొగుడు అప్పుచేసి రిక్షా కొన్నాడు. ఇద్దరూ కలిసి వీలైనంత తొందర్లో ఆ అప్పు తీర్చేయా లనుకుం టున్నారు.

మంగమ్మ పనిలోచేరి రాజేశ్వరి మెప్పు పొందింది. దానిలో పెద్ద సుగుణం ఏమిటంటే—అది మగా ళ్ళున్న చోటకి వెళ్ళదు. వాళ్ళకు ఎడంగా వుండే పన్లు చేసుకుని వెళ్ళిపోతుంది.

రాజేశ్వరికి అన్నివిధాలా నచ్చిన మంగమ్మకు ఓ రోజు డబ్బు అవసరమైంది. భర్త జ్వరంపడ్డా డట. మందులు కొనాలిట. అయిదు రూపాయలు కావాలి.

అప్పటికి మంగమ్మ పనిలో చేరి ఆరునెల్లయింది. ఓ నెల జీతం అడ్వాన్సుగా కూడా తీసు కుంది. అందువల్ల దానికింకా డబ్బులిచ్చే ఉద్దేశ్యం రాజేశ్వరికి లేదు.

"అలాగనేయకండమ్మా! అవ తల మావ ఒళ్ళు జ్వరంతో కాలి పోతున్నాది. మీరు తప్ప డబ్బిచ్చే దిక్కు లేదు నాకు" అంది మంగమ్మ

మంగమ్మ చాలా ఇళ్ళలో పని చేస్తోంది. కానీ వాళ్ళెవ్వరూ రాజే శ్వరిలా వితరణ స్వభావులు కాదని మంగమ్మ అంటూంటుంది. ఏ యిల్లు మానినా సరే, మీ యిల్లు మాననని తరచుగా మంగమ్మ అంటూంటే, ఓట్లు సంపాదించిన రాజకీయ నాయకుడిలా గర్వపడు తుంది రాజేశ్వరి. పనిమనుషులు సాధారణంగా అందరివద్దా అలాగే అంటారని రాజేశ్వరి భర్త చలపతి అంటే—ఆమె ఒప్పుకునేది కాదు. మంగమ్మ కుండ బద్దలుకొట్టినట్లు మాట్లాడుతుందనడానికి ఆమెకు ఎన్నో ఋజువులున్నాయట.

మంగమ్మంటే రాజేశ్వరికి అభి మానమే! అయితే అప్పటికే ఇరవై రూపాయలు అడ్వాన్సిచ్చే సింది. దానికింకో అయిదు రూపా యలు జతపడితే?....ఎన్నాళ్ళకి దాని

బాకీ తీర్తుంది? అదీకాక తన లోకువ కాకపోతే ఎవరైనా ఇంత డబ్బు అడ్వాన్సుగా ఇస్తారా? అలా ఇస్తూ పోతూంటే ఎంతైనా అడుగుతారు. ఎప్పుడో ఓసారి లేదంటేనే కానీ ఈ పద్ధతికి ఫుల్‌స్టాప్ పెట్టడం జరగదు. ఇస్తున్నాం కదా అని అవసరం లేక పోయినా అప్పులడిగేవాళ్ళు చాలా మంది వుంటారు. అందులో పని మనుషులైతే మరి చెప్పక్కర్లేదు.

"ఉంటే ఎందుకివ్వనే! మాకే ఎంతో ఇబ్బందిగా ఉంది. ఈ నెల ఎలా గడుస్తుందో అర్థం కాక చస్తున్నాం" అంటూ రాజేశ్వరి తన ఇంటి ఇబ్బందులన్నీ ఏకరువు పెట్టింది.

"మీ ఖర్చులు మీకుంటాయను కోండి. కానీ అయిదు రూపాయలు మీకో లెక్కలోవి కాదు. అవతల మావ పరిస్థితి బాగోలేదు" అంటూ నసిగింది మంగమ్మ.

ససేమిరా అంది రాజేశ్వరి.

మంగమ్మ మాట్లాడకుండా పని చేసుకోసాగింది.

రాజేశ్వరి భర్తకు కాఫీ యిద్దామని డ్రాయింగ్ రూంలోకి వెళ్ళింది. అక్కడ భర్త లేడుకానీ, టీపాయ్‌మీద అయిదు రూపాయల నోట్ల దొంతర, దానిమీద పేపరు వెయిటూ కనబడింది.

'ఇదేం మనిషో? డబ్బంటే అంత నిర్లక్ష్యం. ఇలా దబ్బొది లేస్తే ఎవరైనా తీయొచ్చు' అనుకుంటూ—"ఏమండీ! ఎక్కడ?" అంటూ కేక పెట్టింది రాజేశ్వరి.

చలపతి పెరట్లో పడుకుని పేపరు చదువుకుంటున్నాడు. భార్య కేక విని పరుగున వచ్చాడు. "ఏమిటే నీ గోల" అనుకుంటూ.

"చూడండి. డబ్బెలా వదిలేశారో?" అంది రాజేశ్వరి.

"అబ్బ! దీనికింత గొడవ చేశావా? పేపరువాడు డబ్బుకోసం ఈవేళ అడిగాడు. నలభై రూపాయలు ఇవ్వాలంటే కొత్త దొంతర విప్పాను. వాణ్ణి పంపించేశాక వీధి తలుపు వేసేశాక, డబ్బు టేబిల్ మీద పెట్టి నేను పేపరు చదువు కుందుకు పెరట్లోకి వెళ్ళాను. ఇంట్లో వున్నది మనమేగదా! వీధి తలుపు వేసేశానుగదా!" అన్నాడు చలపతి.

"బాగుందండీ! పని మనిషింకా వెళ్ళలేదుగా! అది, మీరీ డబ్బు ఇక్కడపెట్టాకే గది ఊడ్చిందేమో" అంటూ కంగారుపడింది రాజేశ్వరి.

"దానికేముంది? లెక్క పెడితే సరి. అయినా మంగమ్మ బుద్ధి నీకు తెలిసిందే కదా! చూడు-నాలు

గొందల అరవై వుంటాయి" అన్నాడు చలపతి.

రాజేశ్వరి నెంబరువంక చూసి వులిక్కిపడి, "ఏమండీ! మీరు నలభై రూపాయలు అంటే ఎనిమిది నోట్లు ఇచ్చారన్నమాట. ఇక్కడ చూస్తే తొమ్మిదో నెంబరుండాలి. కానీ పదో నెంబరుంది. అంటే ఓ అయిదు రూపాయలు తక్కువయ్యాయి" అంది.

"అయిదా? అయిదెలా తక్కువౌతాయి? పోతే ఇంకా పోవాలి గానీ " అంటూ చలపతి కట్ట లాక్కుని చూపి, నమ్మలేక ఓ సారి డబ్బు కూడా లెక్కపెట్టాడు.

"ఒకవేళ మీరా పేపరువాడికి నలభై అయిదిచ్చేశారేమో?" అంది రాజేశ్వరి.

"లేదు. మిగిలిన నోటు తొమ్మిదో నంబరు చూసుకునే వాడికి డబ్బిచ్చాను. నాకు బాగా గుర్తు. అందులో సందేహంలేదు. ఒక్క అయిదంటే అయిదు మాత్రం ఎలా పోయిందో నాకు ఆశ్చర్యంగా వుంది" అన్నాడు చలపతి.

రాజేశ్వరి భృకుటి ముడతలు పడింది, "అయిదంటే సరిగ్గా అయిదురూపాయలు ఆ మంగమ్మ ఇందాక నన్నడిగింది. నేను లేవన్నాను. తప్పకుండా అదే తీసి వుండాలి" అంది.

చలపతి మాట్లాడలేదు. రాజేశ్వరి నెమ్మదిగా దొడ్లోకి వెళ్ళి, "మంగమ్మా! నేను దాచుకున్న డబ్బులోంచి నీకప్పిస్తాను. నాలుగు రోజుల్లో తిరిగివ్వాలి పది రూపాయల నోటిస్తాను- నీదగ్గర చిల్లరుందా?" అనడిగింది.

మంగమ్మ అంట్లు తోముకుంటున్నదల్లా చటుక్కునలేచి చేతులు కడుక్కుని, "ఎంతమంచివారమ్మా! మావ మందులకి పదిరూపాయలవుతుందన్నారు. ఇప్పటికైదు రూపాయలు దొరికాయి. ఆ నోటు నాకాడే ఉంది" అంటూ రొంటి నుంచి ఓ అయిదు రూపాయల నోటు తీసిచ్చింది. రాజేశ్వరి ఆత్రుతగా ఆ నోటు అందుకుంది.

అది తొమ్మిదో నెంబరు నోటు!

రాజేశ్వరి విషయం చెప్పకుండా, "లోపలకురా!" అంది. మంగమ్మ ఆమె ననుసరించింది.

రాజేశ్వరి తిన్నగా డ్రాయింగ్ రూంలోకి దారి తీసింది. అప్పుడే మంగమ్మకి ఏదో బెదురు ప్రారంభమయింది. ఈలోగా రాజేశ్వరి భర్తను పిల్చింది. అతను నోట్ల కట్టతో వచ్చాడు.

"ఈ నోటు చూడండి!

(మిగతా కథ 78వ పేజీలో)

(మనుషులంతా ఒక్కటే ........ 16వ పేజీ తరువాయి)

అందులోదవునో కాదో?" అంటూ భర్త కందించింది రాజేశ్వరి.

మంగమ్మ నోట మాట రాక బెదురు చూపులు చూస్తూ అక్కడే విలబడిపోయింది.

"ఇప్పుడు చెప్పండి! మంగమ్మ డబ్బు తియ్యదన్నారుగా! ఈనోటు అదే యిచ్చింది."

చలపతికి కోపం వస్తే వళ్ళు తెలియదు. ఎదుటి మనిషి ఆడా, మగా అన్నది మర్చిపోయి ఎలా పడితే అలా తిట్టేస్తాడు. ఇప్పుడు చలపతికి కోపం వచ్చేసింది.

"అయిదు రూపాయల నోట్ల కట్టను ధైర్యంగా డ్రాయింగు రూంలో ఎందుకొదిలేశాను? అలా వదిలేయడమంటే నిన్ను గౌర వించడమన్న మాట! కానీ నువ్వు లాంటి గౌరవానికి అర్హురాలివి కాదు. నీ నీచపుబుద్ధి పోనిచ్చు కున్నావు కాదు.

"ఎన్నేళ్ళు గడిచినా, ప్రభుత్వ మెంత సాయం చేసినా మీరెందుకు పైకి రాలేకపోతున్నారు? మీదొంగ బుద్ధులవల్లే! మీ పిల్లలకూ ఇదే బుద్ధులలవడుతున్నాయి. అందుకే చదువుకు పంపించినా ఆఖరికి వాళ్ళు జైళ్ళలో తేల్తున్నారు.

"మీరు నయవంచకులు, కృత ఘ్నులు. కుక్కకుండే విశ్వాసం కూడా మీకుండదు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెడతారు. మా ఉప్పు తిని మాకే ద్రోహం చేస్తారు."

చలపతి తన ఆవేశాన్ని మాట ల్లోకి మారుస్తూంటే మంగమ్మ కళ్ళ నీళ్ళతో అన్నీ వింది. అంతా అయిపోయాక ఆమె తన బుద్ధి గడ్డి తిన్నదనీ, ఈ తప్పు కాయమనీ, ఈ విషయం ఇంకెక్కడా పైకి పొక్కనియ్య వద్దనీ, మళ్ళీ ఎన్నడూ ఇలాంటి తప్పు చేయ ననీ, తన్ను పనిలోంచి తీసివేయ వద్దనీ కాళ్ళా వేళ్ళా పడి వేడు కున్నది.

అతికష్టం మీద రాజేశ్వరి, చలపతి దాన్ని క్షమించారు. అది వెళ్ళిపోయాక, "చస్తే ఇలాంటి పని చేయదు. బాగా బుద్ధి చెప్పాం" అన్నాడు చలపతి.

రాజేశ్వరి తన భర్తను మెచ్చు కుంది.

ఆ తర్వాతనుంచి మంగమ్మ వాళ్ళింట్లో మరింత శ్రద్ధగా, విన యంగా పని చేసుకు పోసాగింది. దాన్ని పరీక్షించడం కోసం ఒకటి

రెండుసార్లు గదుల్లో కావాలనే డబ్బు వదిలేసి రహస్యంగా గమనించేవారు. అన్ని పరీక్షల్లోనూ మంగమ్మ నెగ్గింది. దాని దొంగబుద్ధి పూర్తిగా మాయమైంది.

"ఒకేఒక్కసారి తప్పు చేసింది. దాంతో పూర్తిగా బాగుపడిపోయింది. దీన్నిబట్టి చూస్తే మనం బాగుపడాలంటే తప్పు చేయడం అవసరమేమో ననిపిస్తోంది" అంది రాజేశ్వరి.

"నీ అభిప్రాయం సరైనది కాదు. తప్పుక లభించిన శిక్షనుబట్టి దేశస్థులలో పరివర్తన వస్తుంది. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్నట్లు నేనారోజు దాన్ని వేసిన కేకలు దానిలో శాశ్వతమైన మార్పును తీసుకొచ్చాయి. అది దాని మంచికే జరిగింది" అన్నాడు చలపతి.

రాజేశ్వరికి నిజమేననిపించింది.

ఆ తర్వాత నెల రోజులకు రాజేశ్వరి పుట్టింటికి వెళ్ళింది. మంగమ్మ వచ్చి ఎప్పటిలాగే తన పనులు చేసుకుపోతోంది. అది నాలుగైదు రోజులు అతనికి ఆమడ దూరానే ఉంటూ, తన పనులు చేసుకుపోయింది.

ఓరోజున అది బాత్రూంలోంచి ఎప్పటికీ రాకపోతూండేసరికి చలపతి తనే గది దగ్గరకు వెళ్ళి, అక్కడి దృశ్యాన్నిచూసి స్థంభించిపోయాడు.

మంగమ్మ వంటిమీద బట్టలు లేవు. అది వంగుని బట్టలు పిండుతున్నది. ఆ సమయంలో ఆమె వంటి సొంపులు చలపతి స్పష్టంగా చూశాడు.

అతడి శరీరంలో ఉద్రేకం ప్రవేశించింది. నెమ్మదిగా బాత్రూంలో అడుగుపెట్టి ఆమె వంటిమీద చేయి వేశాడు. మంగమ్మ ఉలిక్కిపడి, "బాబుగారూ! మీరా!" అంటూ ఒళ్ళు కప్పుకోబోయింది.

చలపతి ఆమెనలా చేయకుండా వారించి, బలవంతంగా మీదకు లాక్కుని కౌగలించుకున్నాడు.

"బాబూ! వదిలిపెట్టండి!" అంది మంగమ్మ.

"నేను నిన్ను వదలను" అన్నాడు చలపతి.

"ఇదన్యాయం బాబూ!" అంది మంగమ్మ.

"అన్యాయమని అనుకునే దానివి, నా యింట్లో ఇంకెవ్వరూ లేరని తెలిసికూడా బాత్రూంలో ఇలా ఎందుకుంటావు? నన్ను రెచ్చగొట్టడం కోసమేగదా! నేను రెచ్చిపోయాను. నిన్ను వదలను" అన్నాడు చలపతి.

"అదేంటి బాబూ! అలాగం టారు. మీరు పెళ్ళయినోళ్ళు. నీతి తప్పనోళ్ళు. ఎదురుగుండా ఆడది గుడ్డల్లేకుండా కనబడితే మాత్రం మీద పడతారా? మేమైతే నీతిలే నోళ్ళం. ఎదురుగుండా కనబడితే మాది కాకపోయినా డబ్బు తీసు కుంటాం. నేను మీ మనిషిని కాదు కదా? నన్ను మీరు ముట్టుకుంటా రని ఎలాగనుకుంటాను?" అంది మంగమ్మ.

చలపతి నివ్వెరపోయి ఆమెను వదిలేశాడు.

'అవును. ఎదురుగా డబ్బు కన బడితే ఆమె దొంగిలించాలను కుంది. దాన్నో పెద్ద తప్పుగా భావించి, తను నానా తిట్లూ తిట్టా డామెను. అప్పటి ఆమె ప్రవ ర్తనకీ, ఈరోజు తన ప్రవర్తనకీ తేడా ఏముంది?'

ఈలోగా మంగమ్మ హడా వుడిగా గుడ్డలు వేసుకుంది.

"మంగమ్మా! నిన్ను తిట్టే అర్హత లేదని నా కర్థమయింది. నువ్వు నాకు బాగా బుద్ధి చెప్పావు. కానీ ఈ బుద్ధి చెప్పుకోడాని కిన్నా ళ్ళెందుకు పట్టింది?" అన్నాడు చలపతి.

"మీరైతే కలిగిన మారాజులు. ఎన్నన్నా సాగుతుంది. కానీ మా కెలా సాగుతుంది? ఇప్పుడిప్పుడే మావ రిక్షామీద బాగా డబ్బులు సంపాయిత్తున్నాడు. మీ యింట్లో పని పోయినా కష్టమవదు. అందుకే ఇన్నాళ్ళా అగాల్సొచ్చింది" అంది మంగమ్మ.

అయితే మంగమ్మ పని పోలేదు. చలపతి మాత్రం తన సంస్కారం గురించి ఓ కొత్త విషయం గుర్తించాడు. అయిదు రూపాయలనోటు ఆకర్షణ మంగమ్మను ఎలా ఆహ్వానిం చిందో, అలాగే ఎన్నో ఇతర ఆక ర్షణలు మనిషిని ఆహ్వానిస్తూం టాయి. ఆహ్వానానికిచ్చే బదులు లోనే మనిషి సంస్కారం బయట పడుతుంది. అప్పుడే మనుషులంతా ఒక్కటేనన్న నిజమూ ఋజువవు తుంది.

మనుషులంతా ఒక్కటేనని ఎవరైనా అంటే అందరికీ ఏం స్ఫురిస్తుందో కానీ, చలపతికి మాత్రం మరేదో స్ఫురించి భుజాలు తడుముకుంటాడు. ●

Edited & Published by VIJAYA BAPINEEDU
80, Dhanalaxmi Colony, Madras-600 026, and
Printed by him at Vijaya Graphics;
210-Arcot Road, Madras-600 026. Phone: 422233